## ఘనంగా హరీశ్‌రావు జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ములుగురూరల్, జూన్ 3 : జేడీ మల్లంపల్లి మండలకేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పుట్టిన రోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో హరీశ్‌రావు చేసిన కృషి, స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన ప్రగతి కృషి మరువలేనిదని అన్నారు. దేశంలో తెలంగాణ అగ్ర స్థానంలో ఉండటానికి కారణం అధినేత కేసీఆర్ అని అన్నారు. కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ మొర్రి రాజుయాదవ్, పట్టణ అధ్యక్షుడు చీదర సంతోశ్, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, జిల్లా నాయకులు నారోజు హరినాథ్, ఇటుకాల నరహరి, బక్కి శ్రీనివాస్, బోయిని రవియాదవ్, బారపు రాజు, రేణుకుంట్ల సురేశ్, కట్ల గణపతి, రొంటాల రవి, గాధపాక కుమార్, జిల్లా యూత్ నాయకుడు చోటు మహమ్మద్ పాల్గొన్నారు.

## ఘనంగా గండ్ర జ్యోతి జన్మదిన వేడుకలు


కృష్ణకాలనీ : కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కృష్ణకాలనీ/ చిట్యాల, జూన్ 3: బీఆర్ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జడ్పీ మాజీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్ యాదవ్ పార్టీ శ్రేణులతో కలిసి భారీ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ నూనె రాజు పటేల్, మాజీ కౌన్సిలర్లు ఎడ్ల మౌనికా శ్రీనివాస్, దార పూలమ్మా పోచయ్య, ఆకుదారి మమతా రాయమల్లు, మేకల రజితా మల్లేశ్, మున్సిపల్ మాజీ కో ఆప్షన్ మెంబర్ దొంగల ఐలయ్య, జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్ రెడ్డి, అర్బన్ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు, నాయకులు మామిడి కుమార్ యాదవ్, కట్ల పూర్ణచందర్, నలిగేటి సతీశ్, చిన్నాల ప్రవీణ్, సింగనవేణి చిరంజీవి, శ్రీకాంత్ పటేల్, ఆకుదారి మనోహర్, కొల్లోజు దిలీప్ కుమార్, మహిళా నాయకులు స్వప్న, భాగ్య, పుష్ప పాల్గొన్నారు. చిట్యాలలో పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేశ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్‌రావు, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్, చిట్యాల మాజీ మార్కెట్ డైరెక్టర్ రాజు, జంబుల తిరుపతి, మర్రి నరేశ్, తాటిపల్లి శ్రీను, క్యాతం రమేష్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, జూన్ 3 : సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీవోసీ కార్యాలయంలో వైద్యశాఖ, పంచాయతీరాజ్, డీఆర్డీవో, విద్య, ఆర్‌డబ్ల్యూఎస్, సంక్షేమ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. వానకాలంలో మలేరియా, ఫైలేరియా, మెదడు వాపు, డెంగీ, చికెన్ గున్యా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నదని, ఎప్పటికప్పుడు పరీక్షలు చేస్తూ మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి శుక్రవారం ప్రతి కుటుంబం తప్పని సరి డ్రై డే పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు వ్యక్తి గత శుభ్రత, వ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. వ్యాధులు ప్రబలిన గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి ఇంటింటి సర్వే చేసి వైద్య సేవలు అందించాన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ర్యాపిడ్ టీములు ఏర్పాటు చేయాలని, మంచినీటి వైపు లైన్లు లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో జ్వరాలు ప్రబలిన ప్రాంతాలను హాట్ స్పాట్‌గా గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి మధుసూదన్, ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్, ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ శ్రీకాంత్, డీపీవో వీరభద్రయ్య, డీఆర్డీవో బాలకృష్ణ, బీసీ సంక్షేమ అధికారి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయించొద్దు

వెంకటాపురం(నూగూరు)/ గోవిందరావుపేట, జూన్ 3 : రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవదని ఏడీఏ అవినాశ్‌వర్మ, టాస్క్‌ఫోర్స్ సీఐ రమేశ్ అన్నారు. మంగళవారం వారు పలు పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి స్టాక్ వివరాలను నమోదు చేసుకున్నారు. గోవిందరావుపేట మండలం చల్వాయి, గోవిందరావుపేట, పస్రా గ్రామాల్లో శాంపిల్స్‌లు సేకరించారు. ఏవోలు నవీన్, ఏవో జితేందర్‌రెడ్డి, పస్రా ఎస్సై కమలాకర్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
jobs Apply Now!
★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

WATER PROOFING
★శ్రీ వెంకటేశ్వర వాటర్ ప్రూఫింగ్: వాటర్ లీకేజీ టెక్నిషియన్ నిర్ధారించి చేయబడును. ఓల్డ్ & న్యూ బిల్డింగ్ సొల్యూషన్స్- SS కన్స్ట్రక్షన్స్, Wgl.ప్రొ, శ్రీకాంత్ 9014012652.
NTW-336940

PLOTS FOR SALE
★ఆల్ డెవలప్‌మెంట్ D.T.C.P లే-అవుట్, 1) వరంగల్, 2) ఘట్‌కేసర్, 3) బెంగుళూర్, 4) బొంబాయి, 5) విజయవాడ - HYD హైవేలో తక్కువ ధరకు లభించును. సెల్: 9989552041, 7095401585
NTW-000

PLOT FOR SALE
★Hnk గోపాలపూర్ భద్రకాళి కాలనీ రోడ్ నెంబర్ 2 లో ఈస్ట్ ఫేసింగ్ 300 స్క్వేర్ యార్డ్స్ 30 ఫీట్ల రోడ్డు మంచి వాస్తు క్లియర్ టైటిల్ గల ప్లాటు అమ్మబడును No Brokers
cont : 8790501225 and 99499 12347.
NTW-337079

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# సిబ్బంది లేకుండా విద్యుత్ డివిజన్ ఏర్పాటు

- ఏటూరునాగారం కేంద్రంగా కొత్త డివిజన్
- ములుగు డివిజన్‌లోని సెక్షన్‌ల విభజన


ములుగు జిల్లా కేంద్రంలోని డీఈ కార్యాలయం

ములుగు, జూన్3(నమస్తే తెలంగాణ) : ములుగు జిల్లా ఏర్పాటై ఆరు సంవత్సరాలు పూర్తయిన తర్వాత పరిపాలన సౌలభ్యం కోసం విద్యుత్‌శాఖ అధికారులు ఏటూరునాగారం డివిజన్ కేంద్రంగా కొత్త డివిజన్‌ను ఏర్పాటు చేస్తూ గత నెల 31వ తేదీన సీఎండీ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త డివిజన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన టీజీఎంపీటీసీఎల్ యాజమాన్యం కేవలం ఒక డీఈ పోస్టును ఏటూరునాగారం డీఈ పోస్టుగా ఏర్పాటు చేసి సిబ్బంది నియామకం లేకుండా డివిజన్ ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కొత్త డివిజన్‌లో విద్యుత్ వినియోగదారుల సేవలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. హనుమకొండలోని సీఎండీ పేషిలోని ఒక డివిజనల్ ఇంజినీర్ పోస్టును ఏటూరునాగారం పోస్టుగా మళ్లించారు. అయితే డివిజన్ ఏర్పాటుకు అవసరమైన ఇంతర ఇంజినీర్‌లు, సిబ్బంది నియామకంపై స్పష్టత లేకుండా ఉత్తర్వులు వెలువరించారు. ములుగు డివిజన్ పరిధిలో ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్, పస్రా, తాడ్వాయి సెక్షన్‌లు ఉండనున్నాయి. కొత్తగా ఏర్పాటయ్యే ఏటూరునాగారం సబ్ డివిజన్‌లో ఏటూరునాగారం, కమలాపురం, కన్నాయిగూడెం సెక్షన్‌లతోపాటు వెంకటాపురం(నూగూరు) సబ్‌డివిజన్‌లోని వెంకటాపురం, వాజేడు సెక్షన్‌లు ఏర్పాటు కానున్నాయి. డివిజన్ పాలన వ్యవహారాలు కొనసాగించేందుకు డీఈ పోస్టుతోపాటు ఏఈ కమర్షియల్, ఏఈ టెక్నికల్, ఇద్దరు జూనియర్ అకౌంట్ ఆఫీసర్లు, నలుగురు సీనియర్ అసిస్టెంట్లు ఆరుగురు జూనియర్ అసిస్టెంట్లు, ఒక రికార్డు అసిస్టెంట్, ఇద్దరు ఆఫీస్ సబాడినేటర్లు అవసరం ఉంటారు. అయితే 31న వెలువడిన ఉత్తర్వులలో డీఈ పోస్టు మాత్రమే మంజూరు చేస్తూ ఇతర పోస్టుల గురించి ఎలాంటి ప్రస్తావన లేకపోవడంతో డివిజన్ ప్రారంభంపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. అదనపు పోస్టులు మంజూరు చేయకుండా, అదనపు సిబ్బందిని నియమించకుండా ప్రస్తుతం ఉన్న ములుగు డివిజన్‌లోని ఉద్యోగులను విభజించి నూతన డివిజన్‌ను కొనసాగించేలా అధికారులు చర్యలు చేపడుతున్నట్లుగా తెలుస్తున్నది. జిల్లాలు, సర్కిళ్ల పునర్విభజన జరిగి 10ఏళ్లు దాటుతున్నా విద్యుత్ శాఖలో ఉద్యోగుల విభజన ప్రక్రియ పూర్తి చేయకపోవడంతో సిబ్బంది పనిభారవంతో ఒత్తిడికి గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పూర్తి స్థాయి సిబ్బందితో కొత్త డివిజన్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## యంత్రాలను తొలగించాలి

వెంకటాపురం(నూగూరు), జూన్ 3 : ఇసుక ర్యాంపులలో యంత్రాలను కాకుండా మ్యాన్ పవర్‌ను ఉపయోగించి ఇసుకను తరలించాలని ఆదివాసీ సంక్షేమపరిషత్ జిల్లా కన్వీనర్ సతీశ్ అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆదివాసీల ఉపాధి కోసం ఏర్పాటు చేసిన ఇసుక రీచుల వద్ద కాంట్రాక్టర్లు నిబంధనలకు విరుద్ధంగా జేసీబీలను ఉపయోగించి ఆదివాసీల జీవనాధారాన్ని దెబ్బకొడుతున్నారని అన్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కృష్ణబాబు, రాంబాబు, ప్రశాంత్, సమ్మయ్య, సంజయ్, నవదీప్ తదితరులు ఉన్నారు.

## సింగరేణి పాలిటెక్నిక్ ప్రవేశాలకు దరఖాస్తులు

కృష్ణకాలనీ, జూన్ 3 : సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా అధికార ప్రతినిధి కే మారుతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనింగ్ (30 సీట్లు ), ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ (30 సీట్లు), మెకానికల్ (30 సీట్లు), కంప్యూటర్ సైన్స్ (30 సీట్లు) వంటి వివిధ డిప్లొమా కార్యక్రమాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. పాలీసెట్, ఎన్‌సీసీ, స్పోర్ట్స్, దివ్యాంగుల కోటాలతో సహా అన్ని కోర్సుల ప్రవేశ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. పాలీసెట్ - 2025 ఆధారిత ప్రవేశాలకు ఆన్ లైన్ దరఖాస్తులు (ఫేజ్-I, ఫేజ్-II) కళాశాల వెబ్ సైట్ ద్వారా స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. https://scp.scpolytechnic.com వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ రాజ్య స్థాపనకు కృషి చేయాలి

కృష్ణకాలనీ, జూన్ 3: బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్సీ, ఎస్టీ బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ అపాపరు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కొత్తూరు రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన యుద్ధంలో రెడ్డి, రావులకు అమృత అధికారం వస్తే బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు విషాంధకారం లభించిందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కాసగాని దేవేందర్‌గౌడ్, హబీబ్ పాషా, కండె రవి, పుల్ల అశోక్, పర్లపెల్లి కుమార్, నేరెళ్ల రమేశ్, కోరళ్ల శ్యామ్, రవీందర్, బోయిని ప్రసాద్, ప్రతాప్ పాల్గొన్నారు.

## ఐటీఐ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

భూపాలపల్లి రూరల్/ కాటారం, జూన్ 3 : భూపాలపల్లి, కాటారం ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీ కళాశాలలో 2025 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాళ్లు ఎల్ జుమ్లా నాయక్, భిక్షపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశం పొందే అభ్యర్థులు 10వ తరగతి పాసై ఉండాలని పేర్కొన్నారు. అర్హులు http//iti.telangana.gov.in ద్వారా జూన్ 21 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థుల మొబైల్ నంబర్ ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేయనున్నట్లు చెప్పారు. అభ్యర్థి సీట్ అలాట్‌మెంట్, కాలేజీ వివరాలు సెల్ నంబర్‌కు మెసేజ్ రూపంలో వస్తుందని తెలిపారు.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన

ములుగురూరల్(వెంకటాపూర్), జూన్ 3 : వెంకటాపూర్ మండలకేంద్రంలో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి రఘు, కళాకారులు శంకర్, రవి, బుచ్చన్న, సాగర్, రహిమోద్దీన్, రాజేందర్, సురేశ్, విజయ్‌కుమార్, కిషన్, తిరుపతి, కుమార్, భాస్కర్, దీపక్, నరేశ్, రాము, శోభ పాల్గొన్నారు.

## ఆలయానికి ఆర్థిక చేయూత

టేకుమట్ల, జూన్ 3 : మండలంలోని అంకుషాపూర్, సోమనపల్లి గ్రామస్తుల అధ్వర్యంలో అభయాంజనేయస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీకి కేటీఆర్ సేన సోషల్ మీడియా భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రూ.10,116 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నందికొండ రామ్‌రెడ్డి, పెంట రమేశ్, పెద్దోజు రమణాచారి, పోతనవేణి ఐలయ్య, అబ్బేంగుల శ్రీకాంత్, తిరుపతిరెడ్డి, పెద్దోజు భీష్మాచారి, మంద రాజయ్య, నందికొండ రమాకాంత్‌రెడ్డి దేవేందర్ దంపతులను అభినందించారు.

## ఆయిల్‌పామ్ పంట పరిశీలించిన జిల్లా అధికారి


ఆయిల్‌పామ్ పంటను పరిశీలిస్తున్న జిల్లా అధికారి

మంగపేట, జూన్ 3 : మండల పరిధిలోని నర్సింహసాగర్ గ్రామ పరిసరాల్లో సాగు అవుతున్న ఆయిల్‌పామ్ పంటలను మంగళవారం జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమశాఖ అధికారి సంజీవరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల్లోని డ్రిప్ నిర్వహణ, నీటి యాజమాన్యం, అంతరపంటల సాగు, ఎరువుల వాడకం తదితర అంశాలపై రైతులకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని గంపోనిగూడెం శివారులో ఉన్న మిర్చి ప్రాసెస్ యూనిట్‌ను సందర్శించి యూనిట్ పనితీరును నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కోల్డ్ స్టోరీజీలో ఉన్న మిర్చి నిల్వలు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఉద్యాన అధికారులు శ్రీకాంత్, లావణ్య, ఆయిల్‌పామ్ సిబ్బంది కటుకూరి సాంబశివరావు, డ్రిప్ సిబ్బంది తదితరులున్నారు.

## సింగరేణి క్వార్టర్స్ కోసం కౌన్సెలింగ్

కృష్ణకాలనీ, జూన్ 3 : స్థానిక మైన్స్ రెస్క్యూ స్టేషన్ భవనంలో భూపాలపల్లి ఏరియా కార్మికులకు మంగళవారం క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించినట్లు భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధి కే మారుతి తెలిపారు. టీ-2, ఎండీ (సుభాష్ కాలనీ, 1000 క్వార్టర్స్), రామప్ప కాలనీలలోని 89 ఖాళీ క్వార్టర్లకు 290 మంది ఉద్యోగులను ఈ కౌన్సెలింగ్‌కు పిలువగా ఇందులో 70 మంది తమకు నచ్చిన క్వార్టర్లను ఎంపిక చేసుకున్నట్లు చెప్పారు. అలాగే మరో 19 క్వార్టర్లు మిగిలినట్లు చెప్పారు. కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగిందన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏరియా ఎస్‌వోటు జీఎం ఎస్ కవీంద్ర, ఏరియా ఇంజినీర్ ఎర్రన్న, డీజీఎం సివిల్ రవికుమార్, సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, డీవైపీఎం గుండు రాజు, సీనియర్ వీవో పీ శ్రావణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఏ ప్రణయ్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ


కాటారం : విత్తనాలను అందజేస్తున్న వ్యవసాయాధికారులు

కాటారం/ గణపురం/ మొగుళ్లపలిల/ టేకుమట్ల/ ఏటూరునాగారం/ గోవిందరావుపేట/కన్నాయిగూడెం, జూన్ 3 : జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో చేపట్టిన నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తంలో కాటారం, గణపురం, మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలకేంద్రాల్లోని రైతుల వేదికల్లో రై తులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు బాపురావు, కే శ్రీపాల్, వరంగల్ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త వై ప్రశాంత్, ప్రాంతీ య వరి పరిశోధన అధికారి డాక్టర్ శ్రీజన్, ప్రొఫెసర్ విద్యాధర్, గణపురం పీఏసీఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్, ఏవో ఐలయ్య, డీఏవో నునావత్ వీరూనాయక్, ఏడీఏ నేరెళ్ల రమే శ్, పీజేటీఏయూ శాస్త్రవేత్త బైరి రాజు రైతులకు నాణ్యమైన విత్తనాలపై అవగాహన కల్పించారు. ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాలు వాడితేనే పంట దిగుబడులు కనీసం 15 శాతం పెరుగుతాయన్నారు. నాణ్యమైన విత్తనాలను సేకరించి కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనంను 2నుంచి మూడేళ్ల వరకు వాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కాటారం ఏవో పూర్ణిమ, ఉద్యానవన అధికారి మణి, ఏఈవో అస్మా, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ బీ గోపి, పీజేటీఏయూ వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్య, ఏవో సురేందర్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు రాహుల్, అరుణ్, యోగిత, భరత్, రైతులు నేరేళ్ల రామకృష్ణగౌడ్, రాజిరెడ్డి, ప్రొఫెసర్ జే కమలాకర్, ఏవో వేణుగోపాల్, విస్తరణ అధికారులు రాజ్‌కుమార్, రాజు, గోవిందరావుపేటలో పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, మధు, ఏఈవో గోపాల్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు. కన్నాయిగూడెంలో ప్రొఫెసర్లు కమలాకర్, మధు, ఏఈవో కల్యాణి పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించాలి : వాకర్స్ అసోసియేషన్


క్రీడాకారులను అభినందిస్తున్న వాకర్స్ అసోసియేషన్

ఏటూరునాగారం, జూన్ 3 : ఇటీవల నిర్వహించిన వివిధ రాష్ట్ర స్థాయి క్రీడాపోటీల్లో మెడల్స్ సాధించిన క్రీడాకారులను మంగళవారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అభినందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో అథ్లెటిక్స్, జావెలిన్ త్రో, పరుగుపందెంలో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించిన క్రీడాకారులను ప్రశంసించారు. మరిన్ని మెడల్స్ సాధించేందుకు పోటీ పడాలని అసోసియేషన్ సభ్యులు కోరారు. కార్యక్రమంలో కోచ్ పర్వతాల కుమారస్వామి, వాకర్స్ డాక్టర్ వరప్రసాద్‌రావు, వావిలాల ఎల్లయ్య, చిటమట రఘు, వైద్యుల వెంకటేశ్వర్లు, ముక్కెర భిక్షపతి, వావిలాల స్వామి, ఎర్రల ఎల్లయ్య, వావిలాల సాంబశివరావు, రాజబాబు, పాకులర్తి శ్రీనివాస్, దుర్గారావు, వావిలాల నర్సింగారావు పాల్గొన్నారు.

# పట్టాలు ఇచ్చి హక్కులు కల్పిస్తాం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మ**


గణపురం : సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

గణపురం/ భూపాలపల్లి రూరల్, జూన్ 3 : భూ భారతిలో పట్టాలు ఇచ్చి హక్కులు కల్పిస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. మంగళవారం గణపురం మండలం బుద్దారం, భూపాలపల్లి మండలం వజినేపల్లి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో కలెక్టర్, ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు భూములకు సంబంధించిన సమస్యపై దరఖాస్తులు ఇవ్వాలని దాని ఆధారంగా తహసీల్దార్ విచారణ చేసి పట్టా జారీ చేస్తారని తెలిపారు. తహసీల్దార్ పనిచేయకపోతే, ఆర్డీవోకు, కలెక్టర్ ఫిర్యాదు చేయవచ్చన్నారు. వీరుకూడా పరిష్కరించకపోతే ప్రభుత్వం ఉచిత సేవలతో ల్యాండ్ ట్రిబ్యునల్‌కు వెళ్లడానికి భూ భారతి చట్టంలో అవకాశం కల్పించినట్లు తెలిపారు. రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి గ్రామ పాలన అధికారులను నియమిస్తున్నట్లు చెప్పారు. జూన్ 3 నుంచి 20వరకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని అన్నారు. దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సదస్సుకు వచ్చిన ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను కలెక్టర్‌ను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, పీఏసీఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్, డీసీఎంఎస్ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, గిర్దావర్ రామస్వామి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి భూ భారతి రెవెన్యూ సదస్సులు కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. మంగళవారం ఆయన కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన భూ భారతి సహాయక కేంద్రాన్ని పరిశీలించారు. సిబ్బంది పని తీరును, ప్రజలకు అందుతున్న సేవలను సమీక్షించారు. కేంద్రంలో నమోదైన ఫిర్యాదులు, వాటి పరిష్కార స్థితిని పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 3 నుంచి 20 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనలను సమయానికి పరిశీలించి, సంబంధిత తహసీల్దార్‌కు సిఫారసు చేసి పరిష్కరించాలని సూచించారు. వచ్చిన దరఖాస్తును రిజిస్టర్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. నాయబ్ తహసీల్దార్లు హరిహర, శ్రీనివాస్, ఈడీఎం శ్రీకాంత్ పాల్గొన్నారు.

### గ్రామాల్లో ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు

మహదేవపూర్ (కాళేశ్వరం)/ మల్హార్/ టేకుమట్ల/ కాటారం/ మొగుళ్లపల్లి / వెంకటాపురం (నూగూరు)/ గోవిందరావవుపేట/ ఏటూరునాగారం/కన్నాయిగూడెం, జూన్ 3: భూ భారతి చట్టం అమలులో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సులు పలు మండలాల్లో మంగళవా రం ప్రారంభమయ్యాయి. మహదేవపూర్ మండలంలో అన్నారం, తాళ్లగడ్డ, అంబటిపల్లి, మేడిగడ్డ గ్రామాల్లో డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. అన్నారంలో 125, తాళ్లగడ్డలో 16, అంబటిపల్లిలో 74, మేడిగడ్డలో ఒక దరఖాస్తు వ చ్చినట్లు చెప్పారు. మల్హార్ మండలం తాడిచర్లలో 268, దోమలమాదారంలో 200 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ రవికుమార్ తెలిపారు. దోమలమాదారంలో డీటీ శ్రీనివాస్ పాల్గొన్నారు. టేకుమట్ల మండలం అంకుషాపూర్‌లో 25 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తహసీల్దార్ విజయలక్ష్మి, ఆర్ఐ సంతోష్ తెలిపారు. కాటారం మండ లం ఆదివారంపేట, బయ్యారం గ్రామాల్లో రైతుల నుంచి సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. వివిధ భూ సమస్యలపై రైతుల నుంచి బయ్యారంలో 185, ఆదివారంపేటలో 34 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. ఆదివారంపేట గ్రామంలో రెవెన్యూ సదస్సును కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పరిశీలించారు. రిజిస్టర్లను తనిఖీ చేశారు. డీటీ రామ్మోహన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. మొగుళ్లపల్లి మండలం అకినపల్లి, పోతుగల్ గ్రామాల్లో తహసీల్దార్ జే సునీత రైతుల నుంచి 134 దరఖాస్తులు స్వీకరించారు.వెంకటాపురం(నూగూరు) మండలం బెస్తగూడెంలో 144, మురికాలలో 155 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ వేణుగోపాల్, డీటీ మహేందర్ తెలిపారు. గోవిందరావుపేట మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ సృజన్‌కుమార్, ఆర్ఐలు సుధాకర్, రాజు రైతుల నుంచి దరఖాస్తులు తీకున్నారు. ఏటూరునాగారం మండలం రామన్నగూడెంలో 60, రాంనగర్‌లో 200 దరఖాస్తులను రైతులు సమర్పించారు. కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం, కంతనపల్లిలో 87దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ సర్వర్ తెలిపారు.


జేడీ మల్లంపల్లి బోర్డు వద్ద మంత్రి సీతక్క, నాయకులు

## జేడీ మల్లంపల్లి బోర్డు ఏర్పాటు

ములుగురూరల్, జూన్ 3 : నూతనంగా ఏర్పడిన మల్లంపల్లి మండలానికి దివంగత జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ పేరుతో జేడీ మల్లంపల్లిగా గత నెలలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క స్థానికులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి జేడీ మల్లంపల్లి పేరుతో ఉన్న ఫ్లెక్సీ బోర్డును ఆమె ఆవిష్కరించారు. అనంతరం జగదీశ్వర్ తల్లిదండ్రులను ఆమె సన్మానించారు.

## క్రికెట్ క్రీడా శిబిరం ప్రారంభం

ములుగురూరల్ : జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ క్రీడా శిబిరాన్ని మంగళవారం మంత్రి సీతక్క ప్రారంభించారు. విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యత సాధించేందుకు ప్రభుత్వం ద్వారా క్రీడా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. జిల్లా క్రీడల అధికారి తుల రవి, క్రికెట్ కోచ్ పైడిమల్ల సందీప్ పాల్గొన్నారు. కాగా, తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ సిబ్బంది మంత్రి సీతక్కకు మంగళవారం వినతిపత్రం అందజేశారు.

## ఓవర్సీస్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

ములుగురూరల్, జూన్ 3 : విదేశాలలో పై చదువుల కోసం ఆర్థిక సాయం అవసరం ఉన్న విద్యార్థులు ఈ నెల 30వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అల్పసంఖ్యాక వర్గాల అధికారి రవీందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు సంక్షేమ భవనంలోని రూమ్ నంబర్ 6లో సంప్రదించడంతోపాటు 9989661146కు కాల్ చేయవచ్చునని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గోవిందరావుపేట, జూన్ 3 : మండలకేంద్రంలోని లారీ ఆఫీస్ సమీపంలో ఆగి ఉన్న లారీని కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. లారీ ఆఫీస్ వద్ద జాతీయ రహదారి పక్కనే నిలిచి ఉన్న లారీని గోవిందరావుపేట నుంచి పస్రా వైపు వెళ్తున్న కారు వెనుక నుంచి ఢీకొట్టింది. కారులో ఉన్న కృష్ణకు తల భాగంతో తీవ్ర గాయం కాగా, మరో వ్యక్తి సునిల్‌కు స్వల్ప గాలయ్యాయి. క్షతగాత్రులను ములుగు దవాఖానకు తరలించారు.

## ఎనిమిది ఇసుక ట్రాక్టర్లపై కేసు నమోదు

చిట్యాల, జూన్ 3 : అనుమతి పత్రాలు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఎనిమిది ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. ఆయన కథనం మేరకు.. మండలంలోని కాల్వపల్లి, అందుకుతండా, నేరేడుపల్లి గ్రామాలకు చెందిన ఇసుక ట్రాక్టర్లు మానేరు వాగు నుంచి ఇసుక అక్రమంగా రవాణా తరలిస్తుండగా కాల్వపల్లి ప్రధాన రహదారిపై పట్టుకున్నట్లు తెలిపారు. వాటిని తహసీల్దార్ కార్యాలయానికి తరలించి మంగళవారం జరిమానా విధించినట్లు చెప్పారు. ట్రాక్టర్ల యజమానులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అనంతరం చైన్‌పాక శివారులో తహసీల్దార్ షేక్ ఇమామ్ బాబా ఇసుక ట్రాక్టర్ల తనిఖీలు చేపట్టారు. పత్రాలను పరిశీలించి వాహనాలను పంపించారు.

## దావత్ కోసం వెళ్లి మృత్యువు ఒడిలోకి

గోవిందరావుపేట, జూన్ 3 : మండలంలోని లక్నవరం సరస్సుకు దావత్ కోసం వెళ్లి చెరువులో పడి కాలబోయిన సమ్మయ్య(35) అనే హమాలీ కార్మికుడు మృతి చెందిన ఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. పస్రా ఎస్సై కమలాకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. బుస్సాపూర్ గ్రామానికి చెందిన హమాలీ కార్మికులు యాసంగి సీజన్ కాంటాలు పూర్తి కావడంతో దావత్ కోసం మంగళవారం ఉదయం లక్నవరానికి వెళ్లారు. దావత్‌లో భాగంగా మద్యం సేవించిన సమ్మయ్య సరస్సు గుంతలోకి దిగాడు. అతనికి ఈత రాకపోవడంతో ఆయన నీటిలో మునిగాడు. గంట వరకు నీటిలోంచి బయటకు రాకపోవడంతో తోటి హమాలీ కార్మికులు నీటిలోకి దిగి వెతుకగా సమ్మయ్య లభ్యం కావడంతో బయటకు తీసి చూడగా చనిపోయినట్లు గుర్తించారు. వెంటనే పస్రా పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడికి భార్య సమ్మక్క, ఒక బాబు, పాప ఉన్నారు.

## ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

వెంకటాపురం(నూగూరు), జూన్ 3 : యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం బెస్తగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన బేగ విజయ్(22) ఎలక్ట్రిషియన్‌గా జీవనం కొనసాగిస్తున్నాడు. విజయ్ కొంతకాలంగా ఒక అమ్మాయిని ప్రేమించిన విషయంలో ప్రేమ విఫలమై దిగాలుగా ఉండేవాడు. ఈ క్రమంలో క్షణికావేశంలో జీవితంపై విరక్తి చెంది తెల్లవారుజామున ఇంట్లో ఉన్న దూలానికి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై కొప్పుల తిరుపతిరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


## వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నదని కూతురుపై తల్లి దాడి

మొగుళ్లపల్లి, జూన్ 3 : వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నదని కూతురుపై తల్లి దాడి చేసిన ఘటన మండలంలోని మేదరమెట్లలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కొడారి సదానందానికి టేకుమట్ల మండలం అంకుశాపురం గ్రామానికి చెందిన రాధతో 20 ఏండ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కాగా, ఐదేళ్ల క్రితం సదానందం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. అప్పటి నుంచి రాధ కూలీ పనులు చేసుకుంటూ చిన్న కూతురుతో కలిసి జీవిస్తున్నది. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన కొడారి కుమార్ భార్య ఎనిమిదేళ్ల క్రితం చనిపోవడంతో రాధతో వివాహేతర సంబంధం నెరుపుతున్నాడు. ఇందుకు అడ్డు వస్తున్నదని రాధ చిన్న కూతురుపై దాడి చేసింది. దీంతో ఆమె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా దవాఖానకు పంపించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

## నిలిచిన ఇసుక లోడింగ్

మహదేవపూర్,జూన్ 3 : మండలంలోని బొమ్మాపూర్, ఎల్కేశ్వరం ఇసుక క్వారీల్లో మంగళవారం లోడింగ్ నిలిచిపోయింది. నిర్వాహకులు క్వారీ రహదారి కోసం తీసుకున్న భూములకు కౌలు డబ్బులు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తూ లోడింగ్ పనులను అడ్డుకున్నారు. నిర్వాహకులు ఇసుక లోడింగ్ పనులు నిలిపివేశారు. దీంతో ఇసుక లారీలు మూడు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి.

## వృథాగా మిషన్ భగీరథ నీరు


వృథాగాపోతున్న మిషన్‌భగీరథ నీరు

గణపురం, మే 3 : మండలకేంద్రంలోని పెట్రోల్ బంకు సమీపంలో మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ లీకై మంచినీరు వృథాగా పోతున్నది. వారం రోజులుగా నీరు లీకవుతుండడంతో రహదారి జలమయమైంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అయినా మిషన్ భగీరథ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి పైపులైన్ మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.